# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 10 ఆగస్టు 2025 | పేజీలు 8




# రక్షాబంధన్... ట్రాఫిక్ చక్రబంధం

- వరుస సెలవులతో సొంతూళ్లకు జనం
- హైదరాబాద్‌లో భారీగా నిలిచిన వాహనాలు
- రాష్ట్రవ్యాప్తంగా కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులు
- 'ప్రత్యేక' పేరుతో 50 శాతం వరకు అదనపు ఛార్జీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వరుస సెలవులు, రాఖీ పౌర్ణమి నేపథ్యంలో సొంతూళ్లకు బయలుదేరిన జనంతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. రాజధానితో పాటు జిల్లా కేంద్రాల్లో శనివారం తీవ్ర ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలు ఇబ్బందులుపడ్డారు. హైదరాబాద్ మహానగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షంతో నగరంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారి... ప్రయాణం నరకాన్ని తలపించింది. గచ్చిబౌలి నుంచి మెహిదీపట్నం వైపు వచ్చే మార్గంలో షేక్‌పేట్ పైవంతెన వద్ద వాహనాలు నెమ్మదిగా ముందుకుసాగాయి. పైవంతెన కింద భాగంలో రోడ్డు నిర్మాణ పనులు సాగుతుండటంతో.. రాయదుర్గం, అత్తాపూర్, మెహిదీపట్నం, మాసబ్ ట్యాంక్, బంజారాహిల్స్ వరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. సాధారణ సమయాల్లో 20 నిమిషాలు పట్టే ప్రయాణానికి గంట సమయం వెచ్చించాల్సి వచ్చిందని వాహనదారులు వాపోయారు. మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లు సైతం ప్రయాణికులతో కిక్కిరిశాయి.

నగర శివారు ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచే ట్రాఫిక్ రద్దీ నెలకొంది. మధ్యాహ్నానికి సికింద్రాబాద్–ఉప్పల్, నాంపల్లి– హయత్‌నగర్ మార్గాల్లో తీవ్రరూపు దాల్చింది. ఉప్పల్ జంక్షన్ వద్ద కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరాయి. ఎల్.బి.నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకూ నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ని చక్కదిద్దేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

రాష్ట్రంలోని ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడాయి. వచ్చిన బస్సులు వచ్చినట్లే నిండిపోయాయి. గురువారం నుంచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. శనివారం వరకు మూడు రోజుల్లో 2,600 ప్రత్యేక బస్సులు నడిపించినట్లు ఆర్టీసీ ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'కు తెలిపారు. సోమవారం వరకు అవసరమైన మేరకు ప్రత్యేక బస్సులు నడిపిస్తామని పేర్కొన్నారు.

పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సుల్లో ఛార్జీల్ని ఆర్టీసీ 50 శాతం వరకు పెంచింది. 2003 నాటి జీఓ 16 ఆధారంగా ప్రత్యేక బస్సుల ఛార్జీలను 50 శాతం వరకు 11వ తేదీ వరకు పెంచినట్లు ఆర్టీసీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ఉప్పల్ నుంచి హనుమకొండకు సాధారణ రోజుల్లో సూపర్ లగ్జరీ బస్సు ఛార్జీ రూ.340 ఉండగా.. శనివారం స్పెషల్ పేరుతో రూ.440 వసూలు చేసింది. రాజధాని ఏసీ బస్సు ఛార్జీ సాధారణ రోజుల్లో రూ.390 కాగా.. శనివారం రూ.550కి పెరిగింది. మిగతా రోజుల్లో ఏసీ బస్సు ఛార్జీ కంటే తాజాగా పెంచిన నాన్ ఏసీ బస్సు ఛార్జీ రూ.50 ఎక్కువగా ఉండటం గమనార్హం. అదనపు ఛార్జీలతో పాటు బస్సులు ఖాళీ లేక, సీట్లు దొరక్క ప్రయాణికులు వ్యయప్రయాసలకు గురయ్యారు. అనేక రూట్లలో రెగ్యులర్ బస్సులను కూడా 'స్పెషల్' పేరుతో నడిపించిందని పలువురు తెలిపారు.

-2 లో

# కేసీఆర్ కు రాఖీలు కట్టిన తోబుట్టువులు



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంట్లో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పూర్ణిమ సందర్భంగా కేసీఆర్‌కు ఆయన అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ రాఖీ కట్టారు. కేసీఆర్ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతుడై ఉండాలని వారు ఆకాంక్షించారు. తమ సోదరుడికి మిఠాయిలు తినిపించారు. ఈ వేడుకల్లో కేసీఆర్ అర్ధాంగి శోభమ్మ తదితరులు కూడా పాల్గొన్నారు.రాఖీ కట్టిన అనంతరం కేసీఆర్ తన అక్క లక్ష్మీబాయి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. తన సోదరీమణులకు ఎప్పుడూ అండగా ఉంటానని కేసీఆర్ మాట ఇచ్చారు.

- కేసీఆర్ ఇంట్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు
- మాజీ సీఎంకు రాఖీ కట్టిన ముగ్గురు సోదరీమణులు
- పెద్ద అక్క కాళ్లకు మొక్కి ఆశీర్వచనం తీసుకున్న కేసీఆర్
- అక్కాచెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ
- ముఖ్యమైన పనుల వల్ల ఢిల్లీలో కేటీఆర్.. వేడుకలకు దూరం

# అన్ని ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

## కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ పంచాయతీ కార్యాలయం మొదలుకొని సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ భవనాలపైనా సౌరవిద్యుత్ (సోలార్ పవర్) ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్‌ను పెద్దఎత్తున ఉత్పత్తి చేయాలని మంత్రివర్గం విధాన నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, గిరిజనుల భూముల్లో 'ఇందిరా సౌరగిరి జలవికాసం' పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో శనివారం సచివాలయం

-2 లో

# త్వరలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు



**హైదరాబాద్ పెన్ పవర్:** మానవ జీవితం, పరిపాలనపై కృత్రిమమేధ(ఏఐ) సాంకేతికత అధిక ప్రభావం చూపుతున్న నేపథ్యంలో విద్యార్థులు, వృత్తి నిపుణుల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందించే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఏర్పాటుచేసిన ఈయూప్‌సిస్ సంస్థ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్(జీఐసీ)ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ తయారవుతోందన్నారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో

-2 లో

## రక్షాబంధన్... ట్రాఫిక్ చక్రబంధం

- మొదటి పేజీ తరువాయి

'మహాలక్ష్మి' పథకంతో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో సగటు ఓఆర్ (సీట్ల భర్తీ నిష్పత్తి) 94 శాతానికి చేరింది. శుక్రవారం 57.52 లక్షల మంది ప్రయాణించగా... ఓఆర్ 99% నమోదైంది. శనివారం 120 శాతానికి చేరుకుంటుందని అధికారుల అంచనా.

**మెట్రో కిటకిట..**

మెట్రో రైళ్లలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికులు కిక్కిరిసి ప్రయాణించారు. ఎల్బీనగర్–మియాపూర్, నాగోల్–రాయదుర్గం మార్గాల్లో ఎక్కువ రద్దీ కనిపించింది. గంటల తరబడి ఎదురుచూసినా బస్సులు రాకపోవడం.. వచ్చినా నిండిపోయి ఉండటంతో ప్రయాణికులు మెట్రోను ఆశ్రయించారు. దాదాపుగా 5 లక్షల మంది మెట్రోలో రాకపోకలు సాగించి ఉంటారని అంచనా.

## అన్ని ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

- మొదటి పేజీ తరువాయి

నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, విద్యుత్‌శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్ తదితరులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ... "అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లను హైదరాబాద్‌కు పంపాలి. కలెక్టరేట్లు అన్నీ ఒకే నమూనాలో నిర్మించినందున వాటిపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తాం. భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కలెక్టర్లు ప్రభుత్వానికి పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం. అందులో అన్ని వివరాలు నమోదుచేసి వారంలోగా విద్యుత్‌శాఖకు పంపించాలి. నీటిపారుదల, రోడ్లు–భవనాల శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలు పంపాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈ భూముల్లో 'ఇందిరా సౌరగిరి జలవికాసం' కింద వ్యవసాయ బోర్లకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ఈ పథకం ప్రారంభించాం. ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను కలెక్టర్లు వారంలోగా పంపాలి" అని ఆదేశించారు.

**రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలి**

హైదరాబాద్, న్యూస్‌టుడే: రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్ ఆవరణలో జరిగిన క్విట్ ఇండియా దినోత్సవం, యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ యువతను ప్రోత్సహిస్తున్నారు. వారు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉంది. చావోరేవో తేల్చుకునే నినాదంతో మహాత్మా గాంధీ చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆంగ్లేయులు వేల మందిని జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. అయినా మొక్కవోని ధైర్యంతో ఉద్యమం ఉవ్వెత్తున లేచి బ్రిటిష్ వారిని తోకముడిచేలా చేసింది. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొద్దిరోజుల్లోనే గాంధీ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. సీఎం రేవంత్‌రెడ్డి గిరిజనుల బాగు కోసం 'ఆత్మీయ ఇందిర సౌర గిరి వికాస పథకం' ప్రవేశపెట్టారు' అని భట్టి పేర్కొన్నారు.

## త్వరలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు


- మొదటి పేజీ తరువాయి

ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో హైదరాబాద్‌లో మూడు యూనికార్న్‌లు ఉండేవని, ఇప్పుడు 30–40 వరకు పెరిగాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని పెరుగుతాయన్న ఆశాభావం వ్యక్తంచేశారు. సంస్థ ఛైర్మన్ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ... తమ సంస్థ కెనడాలోని గ్లోబల్ ఒరాకిల్‌తో కలిసి ప్రస్తుతమున్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండేళ్లలో 500 మందికిపైగా పెంచాలని ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఇందులో భాగంగా అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కె.రాజేశ్‌రెడ్డి, టీజీటీఎస్ ఛైర్మన్ మన్నె సతీశ్‌కుమార్, సంస్థ డైరెక్టర్ సృజని, కాంగ్రెస్ నేత జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నస్వామికి చెక్.. 80,000 సీటింగ్ కెపాసిటీతో బెంగళూరులో కొత్త క్రికెట్ స్టేడియం

**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగళూరులో క్రికెట్‌కు చాలా క్రేజ్ ఉంది. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. చిన్నస్వామి ఈ స్టేడియాన్ని మరపిస్తూ బెంగళూరులో అతి పెద్ద క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతున్నారు. భవిష్యత్తులో బెంగళూరు నగరంలో కొత్త క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుంది. ఈ స్టేడియం సూర్య సిటీ, బొమ్మసంద్రలో ఉంటుంది. స్టేడియం సీటింగ్ కెపాసిటీ 80,000 కావడం విశేషం. ఇండియాలోనే రెండో అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా మారనుంది. ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట తర్వాత బెంగళూరు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బొమ్మసంద్రలోని సూర్య సిటీలో రూ.1,650 కోట్లతో మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆమోదించారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర





మోడీ స్టేడియం తర్వాత ఇండియాలో ఇదే అతి పెద్ద స్టేడియంగా మారనుంది. చిన్నస్వామి స్టేడియం కెపాసిటీ 32,000 కాగా.. 17 ఎకరాల్లో విస్తరించి ఉంది. అయితే ఇప్పుడు నిర్మించబోయే కొత్త స్టేడియంలో మూడు రెట్లు పెద్దది కానుంది. కొత్త స్టేడియం బెంగళూరు దక్షిణ శివార్లలో 100 ఎకరాల స్పోర్ట్స్ హబ్ కోసం కర్ణాటక హౌసింగ్ బోర్డు ప్రతిష్టాత్మక ప్రణాళికను కర్ణాటక ప్రభుత్వం ఆమోదించింది. స్టేడియానికి కావాల్సిన నిధులు కర్ణాటక హౌసింగ్ బోర్డు సమకూరుస్తుంది. ఇందులో ఎనిమిది ఇండోర్, ఎనిమిది అవుట్‌డోర్ స్పోర్ట్స్ మైదానాలు, జిమ్‌లు, శిక్షణా సౌకర్యాలు, పెద్ద స్విమ్మింగ్ పూల్, హొటళ్ళు, అంతర్జాతీయ కార్యక్రమాల కోసం ఒక హాల్ కూడా ఉంటాయి.

# యువతలో పెరుగుతున్న గుండెపోటు కేసులు, అసలు కారణం ఇదే : ఎయిమ్స్ డాక్టర్ల వార్నింగ్..

**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొన్నేళ్ల లెక్కలు చూస్తే భారతదేశంలో ఎన్నో రకాల దీర్ఘకాల వ్యాధుల ప్రమాదం వేగంగా పెరుగుతోందని స్పష్టమవుతుంది. చిన్న వయస్సులోనే మధుమేహం, గుండె జబ్బులు, జీవక్రియకు సంబంధించిన చాల రకాల వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారు, దీని వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది మరణిస్తున్నారు. ఈ మధ్య కాలంలో గుండెపోటుతో మరణాల వార్తలు ఎక్కివగా వినిపిస్తున్నాయి, 20 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో కూడా ఈ కేసులు కనిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన ఒక రిపోర్టులో చాల కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. శరీరాన్ని బలంగా, దృడంగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు స్టెరాయిడ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంపై ఎన్నో రకాల చెడు ప్రభావాలు పడటమే కాకుండా యువతలో గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుందని ఎయిమ్స్ నిపుణుల బృందం హెచ్చరించింది. శరీరాన్ని ఆకర్షణీయంగా మార్చుకోవాలనే ఈ వ్యామోహం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని నిరూపిస్తుంది. స్టెరాయిడ్ల వాడకం : శరీరాన్ని ఫిట్ గా ఆకర్షణీయంగా మార్చుకోవాలనే కోరికతో దేశంలోని యువత ఇష్టం వచ్చినట్లు స్టెరాయిడ్లను




ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఎముకలు కరగడం, హార్మోన్ల బ్యాలెన్స్ లేకపోవడం, గుండెపోటు కేసులు వేగంగా పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సీనియర్ వైద్యులు దీనిని ప్రజారోగ్య సంక్షోభంగా చెబుతూ, వెంటనే నివారణను డిమాండ్ చేశారు.

జిమ్‌కు వెళ్లే వారు జాగ్రత్త: కండలు పెరగడానికి, మంచి ఫిజిక్ కోసం పెద్ద పెద్ద సిటీల నుండి చిన్న నగరాల్లో జిమ్‌కు వెళ్లే యువతలో స్టెరాయిడ్ల వాడకం వేగంగా పెరిగింది. ఫిట్‌నెస్ ట్రైనర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు కూడా తప్పుదారి పట్టిస్తూ చాలా మంది యువత అనబాలిక్ స్టెరాయిడ్లు తీసుకుంటున్నారు, ఇవి చాలా చెడు ప్రభావం చూపిస్తాయి. నిపుణులు ఏమంటున్నారంటే: భారతదేశంలో ప్రతి నెల స్టెరాయిడ్ల కారణంగా ఎముకలు కరిగిపోతున్న కేసుల పెరుగుదల నమోదవుతున్నాయని ఎయిమ్స్ ఢిల్లీ ఎండోక్రినాలజీ విభాగం వైద్యులు హెచ్చరించారు. ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ రాజేష్ మల్హోత్రా ప్రకారం, ఫిట్‌నెస్ పేరుతో స్టెరాయిడ్లు తీసుకుంటున్న 25–30 సంవత్సరాల వయస్సు ఉన్న యువకులు 40 ఏళ్లలోపే తుంటి మార్పిడి వంటి శస్త్రచికిత్సలు చేయించుకోవలసి వస్తుంది. స్టెరాయిడ్లు ఎముకల శక్తిని, బలాన్ని దెబ్బతీస్తున్నాయని ప్రజలు అర్థం చేసుకోలేకపోతున్నారని ఎయిమ్స్ డాక్టర్ నిఖిల్ తివారీ అంటున్నారు. దీనిపై అవగాహన పెంచుకోకపోతే రాబోయే 5 ఏళ్లలో భారతదేశంలో యువకుల్లో ఎముకల వ్యాధి (చిన్న వయస్సులోనే ఎముకలు అరిగిపోవడం) ఒక అంటువ్యాధిగా మారొచ్చు అన్నారు.

# ఢిల్లీలో ఘోర విషాదం.. గోడ కూలి 8 మంది దుర్మరణం.. భారీ వర్షాలతో ఢిల్లీ ఆగమాగం





న్యూఢిల్లీ: ఢిల్లీలో ఘోర విషాదం జరిగింది. ఢిల్లీలోని జైత్పూర్ ఏరియాలోని హరి నగర్?లో శనివారం గోడ కూలి 8 మంది చనిపోయిన ఘటన తీవ్ర విషాదానికి కారణమైంది. చనిపోయిన వాళ్లలో ఇద్దరు అమ్మాయిలు కూడా ఉన్నారు. ఇద్దరు చిన్నారులు కూడా ఉండటం మరింత కలచివేసే విషయం. ఒక పాత ఆలయం గోడ కూలింది. ఆ గోడకు ఆనుకుని గుడారాలేసుకుని ఉంటున్న పేదలు ఆ శిథిలాల కింద చిక్కుకుపోయారు. వీళ్లలో ఎక్కువ మంది చెత్త అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఉన్నట్టుండి గోడ కూలడంతో తప్పించుకునే అవకాశం కూడా లేకుండా పోయింది.అప్పటికీ కొందరు స్వల్ప గాయాలతో బయటపడగలిగారు. 8 మంది ప్రాణాలను మాత్రం ఆ కూలిన గోడ బలి తీసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఈ 8 మందిని సమీపంలోని సఫ్దర్?జంగ్ హాస్పిటల్, ఎయిమ్స్ (%ూ××మీూ%) హాస్పిటల్స్?కు హుటాహుటిన తరలించి చికిత్స అందించారు. అయితే.. చికిత్స పొందుతూ 8 మంది చనిపోవడం శోకాన్ని మిగిల్చింది. చనిపోయిన వారిని.. షబీబుల్ (30), రబీబుల్ (30), ముత్తు అలీ (45), రుబీనా (25), డాలీ (25), హాషీబుల్, రుక్సానా (6), హసీనాగా(7) పోలీసులు గుర్తించారు.

ఇలాంటి ఘటనలు జరగకుండా అలాంటి జుగ్గీలను (పేదల గుడారాలు) ఖాళీ చేయిస్తామని సీనియర్ పోలీస్ ఆఫీసర్ ఐశ్వర్య శర్మ తెలిపారు. ఇదిలా ఉండగా.. శుక్రవారం రాత్రి, శనివారం రాత్రి కురిసిన వర్షాలు ఢిల్లీని అతలాకుతలం చేశాయి. ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రక్షా బంధన్ రోజు కూడా భారీ వర్షాల కారణంగా ఢిల్లీలో వరద ఏరులై పారింది. ఢిల్లీలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అయింది. శనివారం ఉదయం ఢిల్లీలో 8.30 గంటలకు వర్షం కురుస్తున్న సమయానికి.. సఫ్దర్ జంగ్ ప్రాంతంలో 78.7 %ఎఎ% వర్షపాతం నమోదైంది.ప్రగతి మైదాన్ ప్రాంతంలో 100 %ఎఎ% వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ఢిల్లీలో యమునా నది నీటిమట్టం 204.50 మీటర్లకు చేరుకుని ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఉంది. దీంతో.. వరద ముంపును వీలైనంత నివారించడానికి ప్రభుత్వం, ఏజెన్సీలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాయి.

# అమెరికాలో కాల్పుల మోత.. ఉలిక్కిపడిన టైమ్స్ స్వేర్..

# తుపాకీతో కాల్పులు జరిపిన 17 ఏళ్ల పోరడు




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ స్కేర్‌లో కాల్పుల ఘటన కలకలం రేపింది. పర్యాటక ప్రాంతంలో చెలరేగిన హింసతో టూరిస్టులు ఉలిక్కిపడ్డారు. అక్కడ నుంచి భయంతో పరుగులు తీశారు. కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పులకు తెగబడింది 17 ఏళ్ల టీనేజర్ అని న్యూయార్క్ పోలీసులు నిర్ధారించారు. ఈ టీనేజర్?కు, మరో వ్యక్తికి గొడవ జరిగిందని.. ఈ గొడవ ముదిరి నిందితుడు ఓపెన్ ఫైర్ చేశాడని విచారణలో తేలింది.

18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు, 65 ఏళ్ల వృద్ధుడు ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం 6 గంటల 20 నిమిషాల సమయంలో మాన్ హట్టన్ టూరిస్ట్ స్పాట్?లో ఈ ఘటన జరిగింది. వెస్ట్ 44th స్ట్రీట్ నుంచి 7th అవెన్యూ వరకూ భారీగా పోలీసులు మోహరించారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. వాస్తవానికి టైమ్స్ స్వేర్ 'గన్ ఫ్రీ జోన్'. అంటే.. పర్మిట్ ఉన్నా సరే టైమ్స్ స్వేర్ సమీప ప్రాంతాల్లో గన్?తో తిరగడం నిషేధం. అలాంటి చోట ఒక మైనర్ గన్?తో కాల్పులు జరపడం ఆందోళన కలిగించే విషయం.

ఈ ఘటనలో ఒక బ్లాక్ కారు కూడా డ్యామేజ్ అయింది. ఈ కాల్పుల్లో గాయపడిన 18 ఏళ్ల యువతి మెడకు బులెట్ గాయమైనట్లు తెలిసింది. 19 ఏళ్ల యువకుడికి కుడి పాదానికి, 65 ఏళ్ల వృద్ధుడికి ఎడమ కాలికి గాయమైనట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను Bellevue Hospitalు తరలించి చికిత్స అందిస్తున్నారు. ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.మాన్ హట్టన్ ప్రాంతంలో జులై 28న సాయంత్రం 6 గంటల సమయంలో కాల్పులు జరిగిన రోజుల వ్యవధిలోనే టైమ్స్ స్వేర్ దగ్గర కాల్పులు జరగడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే టూరిస్టులు ఎక్కువగా విజిట్ చేసే ప్రదేశాల్లో టైమ్స్ స్వేర్ ఒకటి. సంవత్సరానికి సుమారు 50 మిలియన్ల మంది ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. రోజుకు సుమారు 3 లక్షల 30 వేల మంది టూరిస్టులు టైమ్స్ స్వేర్?ను విజిట్ చేస్తుంటారు. అలాంటి చోట కాల్పుల మోత మోగడంతో టూరిస్టులు ఉలిక్కిపడ్డారు.

# వైసీపీ అధినేత సంచలన నిర్ణయం తీసుకుంటారా? ఈరోజు రేపు ప్రకటన ఉండనుందా?




**హైదరాబాద్ పెన్ పవర్:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈరోజు రేపట్లో పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముందని తెలిసింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఈ నెల 12వ తేదీన జరగనుంది. రేపటితో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కడప జిల్లాలో రెండు చోట్ల ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకటి పులివెందుల కాగా, మరొకటి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక. పులివెందుల నియోజకవర్గం జగన్ సొంత నియోజకవర్గం కావడంతో అక్కడ పాగా వేయాలని టీడీపీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అలాగే తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ కూడా అంతే స్థాయిలో శ్రమిస్తుంది.

**పోటా పోటీగా...**

రెండు పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్థిగా దివంగత మహేశ్వర్ రెడ్డి కుమారుడు బరిలో ఉండగా, టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి పోటీలో ఉన్నారు. ప్రచారం ఇరు పార్టీల్లో జోరుగా కొనసాగిస్తున్నాయి. టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ నుంచి అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా తమకు శక్తికి మించి గెలుపొందేందుకు పోరాడుతున్నారు. అయితే అధికార బలం ఉపయోగించి టీడీపీ తమపై అక్రమ కేసులు పెడుతుందని, తమ నాయకులను కొట్టి తమపైనే కేసులు పెడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

**అధికార యంత్రాంగం సహకరించకపోవడంతో...**

కానీ అదే సమయంలో ఎన్నిక సజావుగా జరిగేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటుందని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండదని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే అనేక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై వైసీపీ అభ్యంతరం తెలుపుతుంది. మొత్తం 10 వేలకు పైగా ఉన్న ఓటర్లలో దాదాపు చాలా ఓటర్లు నాలుగు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతుంది. ఎన్నికల కమిషన్ ను కూడా కలిసింది. కేవలం రిగ్గింగ్ చేసుకోవడానికే ఇటువంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడుతుందని వైసీపీ ఆరోపిస్తుంది. ఎన్నికల కమిషన్ ను కలిసినా అదే గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినా స్పందిచడం లేదని వైసీపీ నేతలు అంటున్నారు.

**ఈ నెల 12వ తేదీన ఎన్నిక...**

ఈ నేపథ్యంలో పులివెందుల ఉప ఎన్నిక బరి నుంచి వైసీపీ తప్పుకుంటుందన్న ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు జరగడానికి అంటే ఈ నెల 12వ తేదీన పోలింగ్ కావడంతో ముందుగానే ఎన్నికను బాయ్ కాట్ చేయాలన్న నిర్ణయానికి వైసీపీ నేతలు వచ్చినట్లు వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఎందుకంటే సహజంగా అధికార పార్టీ అన్ని రకాలుగా తమపై ఆధిపత్యం ప్రదర్శించే అవకాశముంటుందని, పోలీసులు, ఎన్నికల అధికారులు అధికార పార్టీకే సహకరించే అవకాశాలున్న పరిస్థితుల్లో తాము ఎన్నిక నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పేందుకు వైసీపీ నేతలు సిద్ధమవుతున్నారు. అప్పుడు ఎన్నిక జరిగినా తాము పోటీ చేయలేదని చెప్పుకోవడానికి అవకాశం దక్కుతుందన్నది వారి ఆలోచన. జగన్ పరువు కూడా నిలబడుతుందని బాయ్ కాట్ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# నమ్రత మామూలు డాక్టర్ కాదు.. తవ్వేకొద్దీ షాకింగ్ నిజాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల కేసులో తవ్వేకొద్దీ అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. చాలా మందిని మోసం చేసి అమాయకులనుంచి బిడ్డలను తీసుకుని సంతానం లేని వారికి అప్పగించిన ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ నమ్రతతో పాటు అనేక మంది అరెస్ట్ అయ్యారు. తాజాగా హైదరాబాద్ పోలీసులు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరంతా విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులే కావడం విశేషం. ఈ కేసులో ఈ ముగ్గురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు విచారణలో గుర్తించి ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ నమ్రత కూడా విచారణలో అనేక విషయాలను వెల్లడించారని తెలిసింది.

**బ్రోకర్లుగా మహిళలు...**

ఈ కేసులో మధ్యవర్తులుగా వ్యవహరించిన వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయ, సరోజ, రత్న అనే ముగ్గురు మహిళలు మధ్యవర్తిత్వం వహించి ఈ అక్రమాల్లో భాగస్వామ్యులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. అంతటితో ఆగకుండా వారి బ్యాంకు ఖాతాలను పరిశీలించి లావాదేవీలను కూడా తెలుసుకుని ఎంత మొత్తం చేతులు మారిందన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారి నుంచి లక్షల రూపాయలు తీసుకుని అమాయకుల నుంచి శిశువులను సేకరించడంతో పాటుగా వారికి కొంత మొత్తం ముట్టచెప్పి పెద్దయెత్తున అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది.

**మాజీ ఎమ్మెల్యే సోదరుడు...**

ఈ కేసులో మరొక కీలక పాత్రధారి మాజీ ఎమ్మెల్యే సోదరుడు కూడా ఉండటం విశేషం. వాసుపల్లి రవిని ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన కేజీహెచ్ లో ఎనస్థీషియా విభాగ అధిపతిగా పనిచేస్తున్నారు. ఆయనతో పాటు విద్యుల్లతతో పాటు మరొక వైద్యురాలు ఉషాదేవిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అయితే వీరందరికీ డాక్టర్ నమ్రత భారీగానే డబ్బులు ముట్టజెప్పినట్లు తెలిసింది. విశాఖలో కేజీహెచ్ కు దగ్గరగానే ఈ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఉండటంతో వీరంతా డ్యూటీలో ఉంటూనే అవసరమైన సమయంలో సృష్టికి వెళ్లి తమ సేవలందించడం పనిగా పెట్టుకున్నారు. వీరంతా ఒకే బ్యాచ్ కు చెందిన వారు కావడంతో నమ్రతకు వీరిని ఆకట్టుకోవడం సులువుగా మారింది.

**గిరిజనులే లక్ష్యంగా...**

అయితే గత కొంతకాలంగా వీరు నడుపుతున్న అక్రమ దందాకు కేజీహెచ్ వైద్యులు సహకరించడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎటువంటి బోర్డు లేకుండానే ఆసుపత్రిని నడపడటమే కాకుండా మధ్యవర్తుల ద్వారా హండ్రెడ్ పర్సెంట్ గ్యారంటీ అన్న పేరుతో జనంలోకి వెళ్లి అమాయకులను నమ్మించి తీసుకు వచ్చి లక్షలు గుంజడం వీరికి వెన్నతో పెట్టిన విద్య అని చెబుతున్నారు. సరోగసి కోసం వచ్చిన వారికి వీర్యం, అండాలు సేకరించడంతో పాటు అద్దెగర్భం ఎవరన్నది తెలియకుండా జాగ్రత్తలు పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ ఏజెన్సీలో అనేక మంది అమాయక గిరిజనులకు వల వేసి పట్టుకుని వారికి తృణమో ఫణమో ముట్టచెప్పి లక్షలు దండుకుంటూ దందా కొనసాగించడం వీరి నైజం. అయితే ఇప్పటి వరకూ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఎంత మందిని మోసం చేసిందన్న దానిపై పోలీసులు మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నారు.

## పోలీసు సిబ్బందికి రాఖీ కట్టిన హోంమంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పోలీసు సిబ్బందికి రాఖీ కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా శనివారం ఉదయం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ నుంచి హోం మంత్రి ఆటోలో ఉషోదయ కాలనీ వరకూ ప్రయాణించారు. ఈ మార్గంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులను కలిసి రాఖీ కట్టి సోదరభావం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ గిరీశ్ కు రాఖీ కట్టి ఆయన యోగక్షేమాలు విచారించారు.

## చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్..

- దేశవ్యాప్తంగా ఘనంగా రాఖీ పండుగ వేడుకలు
- మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో వినూత్న కార్యక్రమం
- చెట్టుకు రాఖీ కట్టి సందేశమిచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- వృక్షాలు ప్రాణవాయువును అందిస్తాయన్న మంత్రి
- అనంతరం చౌహాన్‌కు రాఖీలు కట్టిన మహిళలు, యువతులు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరుగుతున్నాయి. ఈ పండుగ సందర్భంగా మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ వినూత్న కార్యక్రమంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన సంప్రదాయానికి భిన్నంగా ఓ చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను చాటారు. భోపాల్‌లో జరిగిన రాఖీ వేడుకల్లో పాల్గొన్న శివరాజ్ సింగ్ చౌహాన్, ఓ వృక్షానికి రెండు రాఖీలు కట్టి, హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వృక్షాలు మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. పక్షులు, ఇతర జీవరాశులు కూడా చెట్లనే జీవనాధారంగా చేసుకుని బతుకుతాయి. అలాంటి ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని సందేశమిచ్చారు. మానవ సంబంధాలతో పాటు ప్రకృతితో బంధాన్ని కూడా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం, అక్కడికి వచ్చిన పలువురు మహిళలు, యువతులు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాఖీలు కట్టారు. ఆయన వారిని ఆప్యాయంగా ఆశీర్వదించి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో సంప్రదాయం, సామాజిక సందేశం కలగలిసి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బెంగళూరులో వైరల్ గా మారిన టూలెట్ ప్రకటన.. ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగళూరులో ఓ మహిళ పోస్ట్ చేసిన టూలెట్ ప్రకటన ప్రస్తుతం వైరల్ గా మారింది. సాధారణంగా ఇల్లు అద్దెకు ఇవ్వాలంటే సవాలక్ష కండీషన్లు పెట్టే యజమానులు ఇలాంటి ప్రకటన ఇవ్వడమేంటని నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. సదరు అద్దె ప్రకటనలో కండీషన్లు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఇంతకూ అవేంటంటే.. చక్కని మూడు పడక గదుల అపార్ట్ మెంట్ లో ఓ బెడ్ రూంను అద్దెకిస్తానంటూ యువతి ప్రకటించింది.
మహిళలకు మాత్రమే అనే ప్రధాన కండీషన్ తో పాటు 'దయగా ఉంటే చాలు మీరు దయ్యాలను పూజించినా నేను పట్టించుకోను' అని పేర్కొంది. మీరు పొగ తాగినా, మద్యం సేవించినా, మాంసాహారం తిన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. పెంపుడు జంతువులంటే తనకు ప్రేమ అని, మీతో పాటు మీ పెట్ ను తీసుకొస్తే సంతోషిస్తానని తెలిపింది.

అదేవిధంగా, ఈ అపార్ట్ మెంట్ తో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, ఫ్లాట్ మేట్ లుగా వచ్చిన వారు మంచి స్నేహితులుగా మారారని చెప్పింది.

ఈమేరకు శివానీ అనే యువతి ఎక్స్ లో ఈ యాడ్ ను పోస్ట్ చేసింది. పూర్తి ఫర్నీచర్ తో కూడిన బెడ్ రూం ఫొటోలతో వివరాలు వెల్లడించింది. ప్రస్తుతం ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.




# ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌తో సరికొత్త రికార్డు.. జులైలో 19 కోట్లకు పైగా లావాదేవీలు!

- జులైలో రికార్డు స్థాయిలో ఆధార్ ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలు
- గతేడాది ఇదే నెలతో పోలిస్తే గణనీయమైన వృద్ధి నమోదు
- 150కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఫేస్ టెక్నాలజీ వినియోగం
- సంక్షేమ పథకాల నుంచి నియామకాల వరకు విస్తరించిన వాడకం
- మొత్తం ఆధార్ లావాదేవీల సంఖ్య 221 కోట్లు పైనే




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో డిజిటల్ సేవలను మరింత సులభతరం చేస్తున్న ఆధార్ టెక్నాలజీ మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) వినియోగం రికార్డు స్థాయిలో పెరిగింది. గత నెలలో ఏకంగా 19.36 కోట్ల ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలు నమోదయ్యాయని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) వెల్లడించింది. ఇది ఈ టెక్నాలజీ చరిత్రలోనే ఆల్ టైమ్ రికార్డు కావడం విశేషం.గత ఏడాదితో పోలిస్తే ఈ పెరుగుదల చాలా నఎక్కువగా ఉండటం గమనార్హం. గతేడాది జులైలో కేవలం 5.77 కోట్లుగా ఉన్న ఈ లావాదేవీల సంఖ్య, ఏడాది తిరిగేసరికి భారీగా పెరిగింది. అంతకుముందు నెల జూన్‌తో పోల్చినా 22 శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, జులై 1న ఒకే రోజు అత్యధికంగా 1.22 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇది మార్చి 1న నమోదైన 1.07 కోట్ల రికార్డును అధిగమించింది.
ప్రస్తుతం దేశవ్యాప్తంగా 150కి పైగా సంస్థలు ఆధార్ ఫేస్ అథెంటికేషన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. వీటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, టెలికం ఆపరేటర్లు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఈ టెక్నాలజీ ద్వారా సేవలు సురక్షితంగా, వేగంగా అందుతున్నాయి. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించడంలో ఈ టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తోంది. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద పింఛన్లు అందుకునే వారు సులభంగా తమ గుర్తింపును ధ్రువీకరించుకుంటున్నారు. జులైలో 13.66 లక్షల మంది లబ్ధిదారులు ఈ ఫీచర్‌ను ఉపయోగించుకున్నారు. దీంతో పాటు, దేశంలోని 850 వైద్య కళాశాలల్లో హాజరు నమోదుకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఆర్ఆర్‌బీ) వంటి నియామక సంస్థలు అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం కూడా దీనిని వాడుతున్నాయి. మరోవైపు, ఫేస్ అథెంటికేషన్‌తో పాటు వేలిముద్రలు, ఐరిస్ వంటి అన్ని రకాల ఆధార్ అథెంటికేషన్ లావాదేవీల సంఖ్య జులైలో 221 కోట్లకు చేరింది. అదేవిధంగా, ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీలు 39.56 కోట్లుగా నమోదయ్యాయి. ఈ గణాంకాలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల పంపిణీలో ఆధార్ పాత్ర ఎంతగా విస్తరిస్తోందో స్పష్టం చేస్తున్నాయని యూఐడీఏఐ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఎదురెదురుగా శని భగవానుడు.... కుజుడు.. ఎవరికెలా ఉండబోతుంది..

**హైదరాబాద్ పెన్ పవర్:**జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గ్రహాలు ఎప్పటికప్పుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశిస్తూ ఉంటాయి. ఇలా మారే సమయంలో కొన్ని గ్రహాలు ఎదురెదురుగా వస్తాయి. ఆగస్టు 9 శనివారం శని.. కుజుడు ఈ రెండు గ్రహాలు 180 డిగ్రీల కోణంలో ఎదురెదురుగా వస్తున్నాయి. ఇలా రెండు గ్రహాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ప్రతియుతి దృష్టి యోగం ఏర్పడుతుంది.ఇది చాలా శక్తివంతమైన యోగం. 12 రాశుల వారిపై ప్రభావం ఉంటుంది. ప్రతియుతి దృష్టి యోగం వలన ఏ రాశి వారికి ఎలా ఉంటుందో తెలుసుకుందాం. . .




**మేషరాశి :** కుజుడు.. శని .. 180 డిగ్రీల కోణంలో ఎదురెదురుగా రావడం వలన ఈ రాశి వారికి శత్రువులు పెరిగే అవకాశం ఉంది. ఆర్థిక వ్యవహారాల్లో నష్టం జరిగే అవకాశం ఉంది. వృత్తి.. వ్యాపారులు కొంత మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు తోటి వారివలన కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని పండితులు సూచిస్తున్నారు.

**వృషభరాశి :** ఈ రాశి వారికి శని.. కుజుడు ఎదురెదురుగా రావడం వలన శుభ ఫలితాలు ఏర్పడుతాయి. నిరుద్యోగులు గుడ్? న్యూస్? వింటారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్? వచ్చే అవకాశం. వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. పెళ్లి కోసం ఎదురుచూసే వారికి అనుకున్న సంబంధం కుదురుతుంది. వ్యాపారులకు ఎక్కువ లాభాలు ఉంటాయి.జీవితం సంతోషంగా సాగిపోతుంది.

**మిథునరాశి :** కుజుడు... శని గ్రహాలు ఎదురెదురుగా వచ్చి ప్రతియుతి దృష్టి యోగం ఏర్పడడం వల్ల ఈ రాశి వారికి కొన్ని కుటుంబ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆందోళన పెరగడం.. ఒత్తిడి.. మొదలైనవి ఉంటాయి. వాహనం డ్రైవింగ్? విషయంలో అప్రమత్తంగా ఉండండి. కొందరు స్నేహితులు నమ్మించి మోసం చేసే అవకాశం ఉంది. ఇతరుల విషయాల్లో కలుగజేసుకోవద్దు. ఎవరితోనూ ఎలాంటి వాదనలు పెట్టుకోవద్దు. ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పండితులు సూచిస్తున్నారు.

**కర్కాటకరాశి:** శని.. కుజుడు.. ఈ రెండు గ్రహాలు ఒకరిని మరొకరు చూసుకోవడం వలన ఈ రాశి వారికి ప్రతి విషయంలోను శుభఫలితాలు ఉంటాయి. అనుకోకుండా ఆదాయం పెరుగుతుంది. కొత్త ప్రాజెక్ట్?లు చేపడుతారు. పెండింగ్? లో ఉన్న పనులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్? వచ్చే అవకాశం ఉంది. మానసిక ప్రశాంతత కలగడంతో సంతోషంగా ఉంటారు.

**సింహరాశి :** శని.. కుజుడు ఎదురెదురుగా రావడం వలన ఈ రాశి వారికి కుటుంబంలో కొన్ని చికాకులు వచ్చే అవకాశం ఉంది. అనవసరంగా వాదనలు జరిగే అవకాశం ఉంది. ఆదాయం ఉన్నా.. డబ్బు చేతిలో ఉండని పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని పండితులు సూచిస్తున్నారు. మీరు ఎంతగానో ప్రేమిస్తున్న వారు దూరమయ్యే అవకాశం ఉంది. ఆధ్యాత్మిక చింతనతో గడపండి ఉపశమనం పొందుతారు.

**కన్యారాశి :** శని భగవానుడు కుజుడిని చూడటం వలన ఈ రాశి వారికి కొన్ని ఆరోగ్యసమస్యలు వచ్చే అవకాశం ఉంది. వాహనం డ్రైవింగ్? విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు నమ్మిన వారు మీ గురించి దుష్ప్రచారం చేసే అవకాశం ఉంది. ఉద్యోగంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు ఉండవకపోవచ్చని పండితులు సూచిస్తున్నారు. కుటుంబ విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉండండి.

**తులారాశి :** ఈ రాశి వారికి ( శని ... కుజుడు 180 డిగ్రీల కోణంలో ఎదురెదురుగా రావడం వలన) కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. ప్రతియుతి దృష్టి యోగం వలన వ్యాపారస్తులకు అనుకోని లాభాలు కలుగుతాయి. పూర్వీకుల ఆస్తి కలసి వస్తుంది. పెళ్లి సంబంధం చూసే వారు గుడ్? న్యూస్? వింటారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్? తో పాటు వేతనం పెరిగే అవకాశం ఉంది. ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని పండితులు సూచిస్తున్నారు.

**వృశ్చిక రాశి :** శనిభగవానుడు.. కుజుడి చూడటం వలర ఈ రాశి వారికి అన్ని విషయాల్లో శుభపరిణామాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగస్తులు వేతనం పెరగడంతో పాటు ప్రమోషన్? వస్తుంది. వ్యాపారస్తులు అధికంగా లాభాలు పొందుతారు. నిరుద్యోగులకు విదేశాల నుంచి ఆఫర్లు వస్తాయి. ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు.సమాజంలో గౌరవం .. కీర్తి.. ప్రతిష్టలు పెరుగుతాయి. కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడుతాయి. గతంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో మానసికంగా ప్రశాంతత కలుగుతుంది.

**ధనస్సురాశి:** శని .. కుజుడు ఎదురెదురుగా రావడంతో ఈ రాశి వారికి ఆరోగ్య పరంగా కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఉద్యోగస్తులకు స్థానచలనం కలిగే అవకావశం ఉంది. వ్యక్తిగత విషయాలను ఎవరితోను చర్చించవద్దు. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండండి. మోసపోయే అవకాశం ఉంది. ప్రేమ.. పెళ్ళి వ్యవహారాలు వాయిదా వేయండి. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

**మకరరాశి :** ఈరాశి వారికి ఈ యోగం చాలా కలసి వస్తుంది. ఉద్యోగస్తులకు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉంటాయి. కెరీర్? విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారు. సమాజంలో గౌరవం... కీర్తి.. ప్రతిష్టలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. నిరుద్యోగులకు ఆశించిన జాబ్? వస్తుంది. కుంభరాశి: ఈ రాశి వారు ఆర్థిక విషయాల్లో మోసపోయే అవకాశం ఉంది. అనవసర పరిచయాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. తొందరపడి ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దు. ఉద్యోగస్తులు .. వ్యాపారస్తులు ఎలాంటి వాదనలు పెట్టుకోవద్దు. ఆర్థిక విషయాల్లో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతాయి. దక్షిణామూర్తి స్తోత్రం పఠించండి .. అన్ని సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.

**మీనరాశి:** శని.. కుజుడు.. ఎదురెదురుగా రావడం వలన ఈ రాశి వారికి అన్ని విషయాల్లో మంచి జరుగుతుంది. వ్యాపారస్తులు కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల సమయం. ఉద్యోగస్తుల విషయంలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ సమయంలో మీరు తీసుకొనే నిర్ణయం కెరీర్? విషయంలో లైఫ్? టర్నింగ్? పాయింట్? అయ్యే అవకాశాలున్నాయి.

# 5 పాక్ యుద్ధ విమానాలను కూల్చేశాం: ఎయిర్ ఫోర్స్ చీఫ్

**ఆపరేషన్ సిందూర్ లో పాక్ కు జరిగిన నష్టంపై తాజాగా వివరణ**

**మరో భారీ విమానాన్ని కూడా నేలకూల్చామన్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్**

**వీటిని కూల్చేసిన ఘనత ఎస్%-%400 దేనని వెల్లడి**




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు భారీగా నష్టం వాటిల్లిందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తాజాగా వెల్లడించారు. పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడానికి క్షిపణులు వినియోగించామని చెప్పారు. ప్రతిదాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రయత్నించగా మన సేనలు సమర్థమంతంగా అడ్డుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ యుద్ధ విమానాలు మన సరిహద్దుల్లోకి రాగా ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని చెప్పారు.

రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్%-%400 డిఫెన్స్ మిసైల్ లాంచర్ తో ఈ ఐదు విమానాలతో పాటు మరో భారీ విమానాన్ని కూడా కూల్చేశామని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు. వీటన్నింటినీ గాల్లోనే ఎదుర్కొన్నామని చెప్పారు. అదే సమయంలో ఎయిర్ బేస్ లో పార్క్ చేసిన మరో రెండు విమానాలను కూడా మన క్షిపణులు ధ్వంసం చేశాయని వివరించారు. %ూ%-400 గగనతల రక్షణ వ్యవస్థ, డ్రోన్ వ్యవస్థలు బాగా పనిచేశాయని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు.

# చెల్లి చనిపోయినా ఆమె చేయి అన్నను వీడలేదు..

# ఈ అన్నకు 'రాఖీ' కట్టడానికి చెల్లి చేయి బతికొచ్చింది..!



**హైదరాబాద్ పెన్ పవర్:** పేగు తెంచుకు పుట్టక పోయినా ఒకే రక్తం ఉంది వాళ్లలో. ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా అన్నా చెల్లెళ్ల బంధం వాళ్లది. ఒకే మతం కాకపోయినా మత సామరస్యానికి ఉదాహరణ వాళ్లు. ఒక ముస్లిం కమ్యూనిటీలో పుట్టినప్పటికీ.. హిందూ అబ్బాయికి రాఖీ కడుతూ.. అన్నా చెల్లెళ్ల బంధం కులాలు, మతాలకు అతీతం అని నిరూపించారు. మతం కోసం కొట్టుకు చచ్చే ఈ రోజుల్లో మానవత్వానికి ఉన్న బలమేంటో చెప్తోంది ముంబై కి చెందిన అన్మతా అహ్మద్, శివం మిస్త్రీ ల స్టోరీ.

గుజరాత్ కు చెందిన శివం మిస్త్రీ.. ముంబైకి చెందిన అన్మతా అహ్మద్.. చనిపోయిన రియా కలిపిన అన్నా చెల్లెళ్లు. నేను లేకపోయినా.. నీకు మరో చెల్లిని అప్పగించి వెళ్తున్నా అన్నట్లుగా రియా తన అన్న శివంకు అన్మతా అహ్మద్ ను ఇచ్చి వెళ్లింది. అన్మతాలో తన చెల్లి రియాను చూసుకుంటూ.. రాఖీ కడుతుంటే.. తన చెల్లే వచ్చి కడుతున్నట్లుగా ఉందని భావోద్వేగానికి గురయ్యాడు శివం. అన్నా చెల్లెళ్ల బంధానికి మరో కొత్త నిర్వచనం చెప్పిన వీళ్ల బంధం గురించి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**చెయ్యి ట్రాన్?ప్లాంటేషన్ తో కలిసిన బంధం:**

ముంబై గోరెగాన్ కు చెందిన అన్మతా అహ్మద్ అనే 15 ఏళ్ల అమ్మాయి.. 2022 అక్టోబర్ 30న చేయి కోల్పోయింది. ఉత్తరప్రదేశ్ అలీఘర్ లోని బంధువుల ఇంటికి వెళ్లినపుడు 11 వేల కిలోవాట్ల హైపవర్ కేబుల్ తగలటంతో కుడి చేయి పూర్తిగా డ్యామేజ్ అయ్యింది. చెయ్యి తీసెయ్యడంతో రెండేళ్లు ఫిజికల్ గా, మెంటల్ గా చాలా ఇబ్బందులకు గురయ్యింది.

రెండేళ్ల తర్వాత ఓ 200 కిలోమీటర్ల దూరంలో గుజరాత్ వల్సద్ కు చెందిన రియా అనే అమ్మాయి కారణంగా అన్మతాకు కొత్త చేయి వచ్చింది. వల్సద్ కు చెందిన రియా అనే అమ్మాయి కొంతకాలం కింద అనారోగ్యానికి గురైంది. వామ్టింగ్, తలనొప్పి కారణంగా చాలా ఆస్పత్రులు తిరిగినప్పటికీ ఆ అమ్మాయి ప్రాణాలు పేరెంట్స్ కు దక్కలేదు. సూరత్ లోని కిరణ్ ఆస్పత్రిలో రక్తస్రావంతో తుదిశ్వాస విడిచింది ఆ చిన్నారి. అయితే ఆమె అవయవాలు ఇతరులకు పనిచేస్తాయని గుర్తించిన డాక్టర్లు చెప్పిన సలహాతో.. ఆర్గాన్స్ డొనేషన్ కు ముందుకు వచ్చారు. దీంతో రియా కుడి చేతిని అన్మతా అహ్మద్ కు డొనేట్ చేయడంతో ఆమెకు కొత్త చేయి వచ్చింది.

రియా చేయి తనలో ఉందని భావించిన అన్మతా.. రియా ఫ్యామిలీకి దగ్గరైంది. రియా చెయ్యిని అన్మతా లో చూసుకుంటున్న రియా కుటుంబ సభ్యులు అన్మతాను తమ కూతురులా చూసుకుంటున్నారు.

**రియా బతికి వచ్చినంత ఆనందం:**

అన్మతా అహ్మద్.. రాఖీ పండుగ సందర్భంగా.. చనిపోయిన రియా ఇంటికి వచ్చి ఆమె అన్న శివం మిస్త్రీకి రాఖీ కట్టింది. తన చెల్లి వచ్చి రాఖీ కట్టినట్లుగా ఉందని శివం ఆనందం వ్యక్తం చేశాడు. అన్మతా వచ్చి శివం చేతికి రాఖీ కడుతున్నప్పుడు.. మా కూతురు రియా వచ్చి కట్టినట్లు అనిపించిందని శివం తల్లి త్రిషా ఆనందం వ్యక్తం చేసింది. రియా మళ్లీ మా లైఫ్ లోకి వచ్చినట్లు అనిపించింది. ఈ సందర్భంగా రియాకు ఇష్టమైన గులాబ్ జాం రెడీ చేసి అందరం పంచుకున్నాం.. ప్రతీ ఏడాది ఇలాగే రాఖీ పండుగ జరుపుకుంటాం.. ఇవాళ రియా మా మధ్యన ఉన్నట్లుగానే సంతోషంగా గడిపాం.. అంటూ రియా తల్లి త్రిషా మిస్త్రీ భావోద్వేగానికి గురైంది. మా కూతురు చనిపోయాక మళ్లీ ఆమెను తీసుకురాలేం. కానీ మా లైఫ్ లోకి అన్మతా వచ్చిన తర్వాత తమ కూతురే వచ్చినట్లు సంతోషంగా ఉందని ఆమె తెలిపింది.

నాకు అన్నా తమ్ముళ్లు లేరు. శివం మిస్త్రీ తన అక్కను కోల్పోయాడు. అప్పట్నుంచి మేము అన్నా చెల్లెళ్లు అయిపోయాం. నేను అతడికి చెల్లిని.. అతడు నాకు అన్న.. ప్రతీ ఏటా నేను రాఖీ కడతా.. దూరం వ్యక్తులను కలిసినట్లు అనిపించదు. అలా ఆ కుటుంబంతో బంధం పెనవేసుకుంది.. అని రాఖీ కట్టిన సందర్భంగా చెప్పింది అన్మతా అహ్మద్.

రియా చనిపోయాక.. ఆర్గాన్ డొనేషన్ చేస్తే రియా మళ్లీ బతికినట్లుగా ఉంటుందని.. చాలా మందిలో రియాను చూసుకోవచ్చునని గైనకాలజిస్ట్ డా. మస్త్రీ.. రియా పేరెంట్స్ అయిన త్రిషా, బాబీని ఒప్పించారు. పేరెంట్స్ ఒప్పుకోవడంతో రియాకు సంబంధించిన రెండు కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులు, ఒక చేతి, పేగులు ఇతరులకు ట్రాన్స్ ప్లాంట్ చేశారు. రియా కుడి చేయి కూడా ముంబై గ్లోబల్ హాస్పిటల్ లో అన్మతా అహ్మద్ కు ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ ద్వారా అతికించారు. భుజం లెవల్ లో చేయిన ట్రాన్స్ ప్లాంట్ చేసిన అతిచిన్న వ్యక్తిగా అన్మతా నిలిచింది. శనివారం (ఆగస్టు 09) అన్మతా అహ్మద్.. శివం కు రాఖీ కట్టేందుకు వందల కిలోమీటర్లు ప్రయాణించి గుజరాత్ వల్సద్ పట్టణం చేరుకుంది. అక్కడ రియా కుటుంబ సభ్యులను కలిసి.. శివంకు రాఖీ కట్టింది. ఇరు కుటుంబాలు తితాల్ బీచ్ లో సరదాగా గడిపాయి. ఎంతో ఎమోషనల్ గా సాగింది వీళ్ల కలయిక. అన్మతా వెళ్లగానే తన కూతురు కళ్లముందుకు వచ్చినట్లుగా అన్మతాను గట్టిగా కౌగిలించుకుంది రియా తల్లి త్రిషా. చేయి మాత్రమే రియాది అయినప్పటికీ.. అన్మతా తన కూతురులాగే అనిపిస్తోందని భావోద్వేగానికి గురైంది. అన్మతా రాఖీ కడితే.. నా చెల్లి రియా కట్టినట్లుగా ఉందని శివం తన సంతోషాన్ని పంచుకున్నాడు.

# వారెన్ బఫెట్ సంపద రూ.12 లక్షల కోట్లు: రూపాయి కూడా గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేయలేదు.. ఎందుకంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ సంపన్నుల్లో ఫేమస్ వ్యక్తి అమెరికాకు చెందిన ప్రముఖ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్. ఆయన పెట్టుబడి చిట్కాలకు ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారంటేనే తెలుస్తోంది ఆయనకు ఉన్న క్రేజ్. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం.. ఎంత సంపాదించినా ఆడంభరాలకు పోకుండా అవసరమైన మేరకే ఖర్చు చేసే ఆయన ఎల్లప్పుడూ స్పెషలే. ఆచరణలో డబ్బు విలువను తన ప్రవర్తనతో చూపించటంలో ఆయనకు మించిన బిలియనీర్ లేడని చెప్పుకోవచ్చు.

పెట్టుబడుల ప్రపంచంలో ముఖ్యం సరైన స్టాక్స్ ఎంపిక చేసుకోవటమే. అందుకే స్టాక్ మార్కెట్ పెట్టుబడుల్లో వారెన్ బఫెట్ ఒక తిరుగులేని రారాజు అని చెబుతుంటారు నిపుణులు. ప్రస్తుతం ఆయన సంపద విలువ 140 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12 లక్షల కోట్లు. అయితే ఇంత ఆస్థి కలిగిన బఫెట్ ఒక్క రూపాయి కూడా బంగారంలో పెట్టుబడిని కలిగి ఉండకపోవటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకసారి బఫెట్ గోల్డెన్ రూల్స్ చూస్తే అందులో బంగారానికి అస్సలు స్థానం లేదు. అయితే బఫెట్ బరిక్ గోల్డ్ అనే బంగారం తవ్వకాలు చేపట్టే కంపెనీలో మాత్రమే పెట్టుబడి పెట్టారు. కానీ అందులో ఎక్కువ కాలం డబ్బును పెట్టుబడిగా పెట్టలేదు. అందరికీ వచ్చే అనుమానం సేఫ్ హెవెన్ అయిన గోల్డ్ లో బఫెట్ ఎందుకు పెట్టుబడులు పెట్టలేదనే. వారెన్ బఫెట్ బంగారాన్ని ఒక నాన్ ప్రొడక్టివ్ ఆస్తిగా చూస్తానని 2011లో చెప్పారు. బఫెట్ దృష్టిలో పొలాలు, వ్యాపారాలు బంగారం కంటే ఎక్కువ విలువైనవిగా పరిగణించబడుతోంది.

2011తో పోల్చేతే బంగారం రేటు ప్రస్తుతం డబుల్ అయ్యింది. సగటున బంగారం 5 శాతం రేటున వృద్ధి చెందగా ఇదే కాలంలో అమెరికా స్టాక్ మార్కెట్లు 14 శాతం రాబడిని అందించాయి. బంగారం ధరల చరిత్రను పరిశీలిస్తే.. ఒక్కసారిగా గోల్డ్ రేట్లు పెరగటానికి ముందు చాలా సంవత్సరాలు అది పెద్దగా రాబడిని ఇవ్వకుండా స్థబ్దుగా కొనసాగింది. ఉదాహరణకు గడచిన 6 నెలల కాలంలో గోల్డ్ రేట్లు 70వేల స్థాయిల నుంచి లక్షకు తులం చేరుకున్నాయి. 2020లో భారీగా తగ్గి నష్టాలను ఇచ్చిన గోల్డ్ గడచిన 5 ఏళ్లుగా పెరుగుదలను చూసింది.

%ూూూ =జూాణ : +శీశ్రీస =ఘ్వ%:

రాఖీ రోజు గుడ్‌న్యూస్.. దిగొచ్చిన గోల్డ్ రేట్లు..2009లో ఔన్సు బంగారం రేటు వెయ్యి డాలర్ల వద్ద ఉన్నప్పుడు రానున్న 5 ఏళ్లలో బంగారం పరిస్థితి ఎలా ఉంటుందని కామెంట్ అడగగా బఫెడ్ బదులిస్తూ.. ఏముంది గోల్డ్ ఏమీ చేయదు కాబట్టి మీ వైపు చూస్తూ ఉంటుంది అంతే అన్నారు. గోల్డ్ స్థిరమైన రాబడిని ఇవ్వదని అదొక ప్రాణం లేని ఆస్థి అని వారెన్ బఫెట్ చెబుతుంటారు అందుకే ఆయన గోల్డ్ ఇన్వెస్ట్మెంట్స్ చేయరు.

# రక్తసంబంధాన్ని రాజకీయమే డామినేట్ చేస్తుందిగా?

**హైదరాబాద్ పెన్ పవర్:**రక్తసంబంధాన్ని రాజకీయం డామినేట్ చేస్తుంది. ఎందుకంటే తమకు అనుబంధం కంటే పాలిటిక్స్ ముఖ్యమని భావించే వారు ఎక్కువగా ఉన్నారు. పాలిటిక్స్ లో ఉన్న పరపతి, రాజకీయంలో ఉన్న కిక్కు రక్తసంబంధంలో ఉండవని మరోసారి స్పష్టమయింది. అన్నా చెల్లెళ్లు ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు రరక్షాబంధన్ కు దూరంగా ఉండటమంటే వారికి రాజకీయాలే ఎక్కువన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పదవుల కోసం కొందరు, ఆస్తుల కోసం మరికొందరు రక్తసంబంధాన్ని కూడా వదులుకునే పరిస్థితికి వచ్చారంటే అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకోవడానికి అన్నాచెల్లెళ్ల మధ్య పెరుగుతున్న సంబంధాలు రక్షాబంధన్ కు దూరం చేస్తున్నాయి.



**కేటీఆర్, కవిత...**


తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇద్దరూ మొన్నటి వరకూ అన్నాచెల్లెళ్లకు ఆదర్శంగా నిలిచారు. ఇద్దరి మధ్య పొరపొచ్చాలు బయటకు కనిపించలేదు. కల్వకుంట్ల కవిత ప్రతి ఏడాది తన సోదరుడు కేటీఆర్ ఇంటికి వెళ్లి రాఖీ కట్టి ఆశీర్వచనం తీసుకునే వారు. అలాంటి కవిత నేడు రక్షాబంధన్ ను కేటీఆర్ కు కట్టకపోవడం రాజకీయంగానే కాదు సామాన్య ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. తెలంగాణలో ఇటువంటి సంస్కృతికి అద్దం పట్టేలా ఈ అన్నా చెల్లెళ్లు వ్యవహరిస్తున్న తీరును కొందరు సోషల్ మీడియాలో తప్పుపడుతున్నారు. అయితే కేటీఆర్ పార్టీ పనిమీద ఢిల్లీ వెళ్లడంతో రక్షాబంధన్ వేడుకలకు వెళ్లలేదని సమర్థించుకున్నప్పటికీ, ఈ ఏడాది మాత్రమే ఇలా ఎందుకు జరిగిందన్న ప్రశ్నలకు కల్వకుంట్ల కుటుంబం నుంచి జవాబు లేదు.

**జగన్.. షర్మిల...**

ఆంధ్రప్రదేశ్ కు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆయన చెల్లెలు వైఎస్ షర్మిల కూడా రక్షాబంధన్ కు దూరంగా ఉన్నారు. అయితే వీరిద్దరూ రాఖీ పండగ వేడుకకు దూరంగా ఉండటం తొలి ఏడాది మాత్రం కాదు. గత కొన్నాళ్లుగా ఈ ఇద్దరి అన్నా చెల్లెళ్ల మధ్య దూరం పెరిగింది. బంధానికి బీటలు వారింది. రాజకీయ పదవులతో పాటు, ఆస్తి తగాదాలు కూడా వీరి మధ్య మనస్పర్థలు రావడానికి కారణమన్న సంగతి అందరికీ తెలిసిందే. జగన్ బెంగళూరులోనూ, షర్మిల హైదరాబాద్ లోనూ ఉన్నారు. రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా చెల్లెళ్లు అన్నలపై రాజకీయ పోరాటం చేస్తుండటంతో రాఖీ పౌర్ణమి వేడుకకు ఈ రెండు కుటుంబాలు దూరంగా ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ప్రజలకు నీతులు చెప్పే నాయకులు తాము అనుసరించే ఆచార వ్యవహారాలను జనం గమనిస్తున్నారన్న విషయం కూడా మర్చిపోయినట్లే కనపడుతుంది.

# వియత్నాంలో ఆపిల్ మ్యాక్‌బుక్ కొన్న ట్రావెలర్.. సూపర్ రూ.36వేలు సేవింగ్..

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయులు ఎంతైనా తెలివైనోళ్లు బ్రో. ఎంత తక్కువకు ఏదైనా వస్తువును కొనొచ్చు అనే బేరసారాలు చేయటం సహజమే. అయితే ఇంకొద్దిగా ముందుకెళ్లి తెలివిగా స్మార్ట్ ప్లానింగ్ చేసి ఖరీదైన వస్తువులను కూడా తక్కువ రేట్లకు ఎలా కొనొచ్చనే విషయాన్ని ఒక భారతీయ ట్రావెలర్ తన రెడిట్ పోస్టులో పంచుకోవటం ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.




@Shuict అనే యూజర్ పేరు కలిగిన వ్యక్తి ఆపిల్ మ్యాక్ బుక్ తన 11 రోజుల వియత్నాం హాలిడేలో ఎలా తక్కువ రేటుకు కొనుగోలు చేశాడనే విషయాన్ని పంచుకున్నారు. దీంతో ఒకేసారి వెకేషన్ ఎంజాయ్ చేయటంతో పాటు తనకు కావల్సిన వస్తువును తెలివిగా తక్కువ రేటుకే తెచ్చుకోగలిగాడు. తాను వియత్నాంలోని హనోయికి వెళ్లి అక్కడ రిమోట్ వర్క్ చేసుకుంటూనే నగరాన్ని అన్వేషించినట్లు పేర్కొన్నారు.

వాస్తవానికి వియత్నాంలో ఆపిల్ ఉత్పత్తులు తక్కువ రేటు ఉండటంతో పాటు టూరిస్టులకు వ్యాట్ పన్ను రిఫండ్ ఆఫర్ చేస్తోంది. అయితే కొనే ముందు షాపు యజమానిని వ్యాట్ రిఫండ్ క్లెయిమ్ కోసం అవసరమైన డాక్యుమెంట్లు ఇస్తారా లేదా అనే విషయాన్ని కనుక్కోవాలని సూచించారు. భారతదేశంలో మ్యాక్ బుక్ ఖరీదు రూ.లక్ష 85వేలుగా ఉంది. కానీ దానిని వియత్నాంలో రూ.లక్ష 48వేలకు కొన్నాడు సదరు ట్రావెలర్. దీంతో అతనికి నేరుగా రూ.36వేల 500 తగ్గింపు లభించింది.

తాను వియత్నాం ట్రిప్ కోసం మొత్తంగా అంటే మ్యాక్ బుక్, విమాన ఖర్చులు, హొటల్ స్టే, ఫుడ్, యాక్టివిటీస్ కోసం రూ.2లక్షల 80వేల వరకు ఖర్చయిందని చెప్పాడు యూజర్. అయితే తనకు అక్కడి ప్రభుత్వం నుంచి వ్యాట్ రిఫండ్ వచ్చిన తర్వాత ఇది మొత్తంగా రూ.లక్ష 97వేలకు తగ్గినట్లు చెప్పాడు. ఇందులో తన మ్యాక్ బుక్ ఖర్చు తీసేస్తే కేవలం రూ.48వేలకే వియత్నాం ట్రిప్ పూర్తి చేసుకోగలిగినట్లు వెల్లడించాడు. ఇదంతా చదివిన వాళ్లు నువ్వు గ్రేట్ బాసు అంటున్నారు నెట్టింట. ఎంజాయ్ చేస్తూనే తక్కువ రేటుకు మ్యాక్ బుక్ దక్కించుకోవటానికి అతను ఫాలో అయిన టెక్నిక్ అదుర్స్ అంటూ క్రేజీ కామెంట్స్ పెండుతున్నారు.

# వేతనాల పెంపు: నిర్మాతల ప్రతిపాదనలకు నో చెప్పిన ఫిల్మ్ ఫెడరేషన్




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు విషయమై నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

షరతులతో కూడిన వేతనాల పెంపు ప్రతిపాదనలను నిర్మాతలు ముందుకు తెచ్చినప్పటికీ, వాటిని అంగీకరించేది లేదని ఫెడరేషన్ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుంచి తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఫెడరేషన్ ప్రకటించింది.

శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో నిర్మాతలు తమ నిర్ణయాన్ని వెల్లడించారు. ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, మూడు విడతల్లో వేతనాలు పెంచేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. రోజుకు రూ.2 వేల కంటే తక్కువ తీసుకునే కార్మికులకు మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం పెంపు ఇస్తామని, రూ.1000 కంటే తక్కువ వేతనం ఉన్నవారికి వెంటనే 20 శాతం పెంచి, మూడో ఏడాది మరో 5 శాతం పెంచుతామని చెప్పారు. అయితే, చిన్న బడ్జెట్ సినిమాలకు పాత వేతనాలే కొనసాగుతాయని, నాలుగు షరతులకు ఒప్పుకుంటేనే ఈ పెంపు అమలవుతుందని నిర్మాతలు తెలిపారు.

అయితే, నిర్మాతల షరతులు ఫెడరేషన్‌ను విభజించేలా, యూనియన్ల ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఫెడరేషన్ నేతలు ఆరోపించారు. 13 సంఘాలకు చెందిన రోజువారీ కార్మికులందరికీ ఒకే విధమైన వేతన పెంపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాతల ప్రతిపాదనలను తిరస్కరిస్తూ, తమ ఆందోళనను ఆదివారం నుంచి మరింత తీవ్రతరం చేయనున్నట్లు ఫెడరేషన్ నేతలు ప్రకటించారు.